ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
25-01-2025
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 132 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# పెట్టుబడులకు ఆహ్వానం



**వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో ఏపీకి జవసత్వాలు కల్పించడంతో పాటు పెట్టుబడులను ఆకర్షించేలాలా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సాగింది. దావోస్‌లో నాలుగు రోజుల పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. ప్రభుత్వ పాలసీలు, అవకాశాలు, ఆలోచనలను వివరించి దిగ్గజ సంస్థలకు ఆహ్వానం పలికారు.**

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్ వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలుఅధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఎపి బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు.

...మిగతాది 2 లో

# కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి



2 లో



...మిగతాది 2 లో

# పీఎంఏవై కింద 20 లక్షల ఇళ్లు

**గృహ నిర్మాణం, పట్టణ ప్రణాళికలపై కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహించారు. ఇందులో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి... పీఎం ఆవాస్ యోజన (అర్బన్) కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు కేంద్రం చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు.**

**జయభేరి, హైదరాబాద్ :**
తెలంగాణకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పీఎంఏవై 2.0లో చేరిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన సమగ్ర డేటా సిద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి ఆ మేరకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. దేశంలోని మహానగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉన్నందున మెట్రో ఫేజ్ II కింద ఆరు కారిడార్లను గుర్తించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఆరింటిలో తొలి అయిదు కారిడార్లకు సంబంధించి (76.4 కి.మీ.) డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కోరారు.
గృహ నిర్మాణం, పట్టణ ప్రణాళికలపై కేంద్ర మంత్రి ఖట్టర్ హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటు ఉపముఖ్యమంత్రి భట్టి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

...మిగతాది 2 లో

# యుద్ధం చేస్తారా.. ఊరుకుంటారా..

## ఎమ్మెల్సీ ఎన్నికపై కేసీఆర్ మౌనం ఎందుకు?



2 లో

**కేసీఆర్.. రాజకీయ వ్యూహాలు రచించడంలో దిట్ట. కానీ ఇటీవల సైలెంట్‌గా ఉంటున్నారు. కారణాలు ఏంటో ఎవరికీ తెలియదు. కానీ.. నాయకులు మాత్రం అయోమయంలో ఉన్నారు. ముఖ్యంగా కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ చర్చ జరుగుతోంది. బాస్ ఏం చెప్పడం లేదు.. ఏం చేద్దామని చర్చించుకుంటున్నారు.**



# గ్రామ సభల్లో మర్లబడుతున్న తెలంగాణ

...మిగతాది 3 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పీఎంఏవై కింద 20 లక్షల ఇళ్లు

సీఎం రేవంత్ ప్రస్తావించిన అంశాలు:
"మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు కేంద్రం చేయూతనివ్వాలి. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి అయ్యే రూ.10 వేల కోట్లు మంజూరు చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) కు నిధులివ్వాలి. తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసింది. వరంగల్ నగరంలో రూ. 41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు నిధులు కేటాయించాలి. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులకు నిరంతరం సాగు నీరు అందించేందుకు వీలుగా పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించాలి. విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలను సమర్పించాం. వెంటనే మంజూరు చేయాలి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలి. కొత్త పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పడుతుంది. అందువల్ల ఆర్‌పీపీవో లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు విధించే జరిమానాలు మాఫీ చేయాలి" అని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## యుద్ధం చేస్తారా.. ఊరుకుంటారా..

త్వరలో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై.. అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఇక్కడి నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటు బీజేపీ ఈ సీటుపై కన్నేసింది. కానీ బీఆర్ఎస్ మాత్రం మౌనంగా ఉంది. పార్టీ నుంచి, కేసీఆర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో నేతలు అయోమయంలో ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఆ తర్వాత 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. మూడో స్థానానికి పడిపోయింది. ఆ తర్వాత వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. దాంట్లోనూ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో.. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నిక తెరపైకి వచ్చింది. దీనిపైనా కేసీఆర్ ఎటూ తేల్చడం లేదు. పోటీ చేయబోతున్నామని గానీ.. చేయడం లేదని గానీ చెప్పడం లేదు. అటు బీజేపీ, కాంగ్రెస్ మాత్రం గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయి. ఒక్క బీఆర్ఎస్ పార్టీనే క్షేత్రస్థాయిలో వర్క్ చేయడం లేదనే టాక్ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ.. అధినేత నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో.. సైలెంట్‌గా ఉంటున్నారు. బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు క్యూకడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారనే చర్చ పార్టీలో జరుగుతోంది. అయితే.. ఈ ఎన్నికల ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థలపై ఎన్నికలపై పడుతుందనే చర్చ బీఆర్ఎస్‌లో జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే.. పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూపి.. ఆశించిన ఫలితాలు రావని గులాబీ బాస్ ఆలోచిస్తున్నట్టు నేతలు చెబుతున్నారు. కానీ.. అసలు పోటీ చేయకపోతే అస్త్ర సన్యాసం చేసినట్టు అవుతుందని కేసీఆర్ వద్ద కొందరు నేతలు అన్నట్టు తెలిసింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని.. బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచినా పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదు. అభివృద్ధి కోసమంటూ అధికార పార్టీలో చాలామంది చేరతారు. ఇవన్నీ తెలిసినా కేసీఆర్ ఈ ఎన్నికపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని కారు పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా 100 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని కేటీఆర్ గట్టిగా చెప్పారు. కానీ ఈ ఎన్నికపై ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే.. బీఆర్ఎస్ పట్టు ప్రజల్లో ఎలా ఉందో తెలుస్తుంది. పోటీ చేయకపోతే బీఆర్ఎస్ భయపడిందని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేస్తారు. అప్పుడు క్యాడర్‌లో నమ్మకం సన్నగిల్లుతుంది. ఇది పార్టీకి మరింత ప్రమాదం. ఫలితాలు ఎలా వచ్చినా పర్లేదు.. పోటీ చేయాలని మెజార్టీ నేతలు కేసీఆర్ వద్ద అన్నట్టు తెలిసింది. ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తే.. శ్రేణుల్లో ఊపు వస్తుంది. మరింత గట్టి ఫైట్ చేయొచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. ఒకవేళ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోతే.. లోపం ఎక్కడుందో సరిచేసుకునే అవకాశం ఉంటుందని నేతలు అన్నట్టు తెలిసింది. అయినా కేసీఆర్ మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. చూడాలి మరి గులాబీ దళపతి ఏ నిర్ణయం తీసుకుంటారో.

## దావోస్ టూర్ ను సీఎం రేవంత్ రెడ్డి బోగస్ గా మార్చారు



✍ జయభేరి, హైదరాబాద్:

దావోస్ టూర్ ను సీఎం రేవంత్ రెడ్డి బోగస్ గా మార్చారు. గతం లో మాదిరిగానే సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన అబద్దాలతో గడిచింది. దావోస్ పెట్టుబడుల పై రేవంత్ రెడ్డి ప్రతిపక్షం లో ఉన్నపుడు ఓ మాట అధికారం లో ఉన్నపుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్ అన్నారు. .పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతం లో ఉన్నారు ..పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉపయోగం లేదన్నారు. ఇపుడు మాత్రం పెట్టుబడుల పై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్ లో గత సంవత్సరం లో వచ్చిన పెట్టుబడులు 40 వేల కోట్ల రూపాయలు అని ప్రభుత్వం ప్రకటించింది. అందులో ఇప్పటివరకు వచ్చినవి ఏమీలేవు. భట్టి విక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు. మేఘా కంపెనీ ని రేవంత్ ఈస్ట్ ఇండియా కంపెనీ తో పోల్చారు. ఈస్ట్ ఇండియా కంపెనీ యూరోప్ లో ఉంది. దావోస్ కూడా యూరోప్ లో ఉందని అన్నారు. మేఘా కంపెనీ యూరోప్ కు చెందినదనే దావోస్ లో ఒప్పందం కుదుర్చుకున్నారా ? సన్ సంస్థ ఎండీ దావోస్ లో లేకున్నా ఉన్నారని ఆయనతో ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎంఓ తప్పుడు ప్రకటన ఇచ్చింది. .రాష్ట్రానికి సీఎం గా ఉన్న వ్యక్తి తప్పుడు సమాచారం ఇవ్వొచ్చా ? సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సంఘ్వీ స్థానం లో వేరే వ్యక్తి తో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో దిగారు. .అమెజాన్ సంస్థ పెట్టుబడులు కూడా కేసీఆర్ హాయం లో వచ్చినవే ..ఇపుడు వచ్చాయని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. పాకిస్థాన్ కు చెందిన సంస్థ మెయిన్ హార్ట్ ఎండీ తో రేవంత్ మరోసారి సమావేశమయ్యారు. మూసి అభివృద్ధి పేరిట పాకిస్థాన్ సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది. డెస్టినేషన్ వెడ్డింగ్ లు చూశాము .ఇపుడు రేవంత్ రెడ్డి దావోస్ లో మన రాష్ట్రం కంపెనీ లతో దావోస్ లో ఒప్పందాలు కుదుర్చుకుని డెస్టినేషన్ ఇన్వెస్ట్మెంట్స్ గా మార్చారు. గతం లో కుదిరిన ఒప్పందాలు ఎంత వరకు వాస్తవ రూపం దాల్చాయో శ్వేత పత్రం ప్రకటించాలి. బోగస్ కంపెనీ లతొ ఒప్పందాలు కుదుర్చుకుని రేవంత్ ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న కొన్ని కంపెనీల పేర్లు అసలు మనుగడలోనే లేవు. దావోస్ అంటే బోగస్ గా మార్చిన ఘనత రేవంత్ రెడ్డి దే. సీఎం దావోస్ టూర్ కామెడీ సర్కస్ గా మారింది. అంకెల గారడీ తప్ప పెట్టుబడుల లెక్కల్లో వాస్తవం లేదని అయన అన్నారు.

# కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి

**ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు.**



✍ జయభేరి, హైదరాబాద్ :

కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైంది? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన "దాన వీరుడు"గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి 'శిలాదిత్య' అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్థ్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని 'మహాదానభూమి' అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?" అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి 'రాజా' అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభ మేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమీందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు. కాలక్రమంలో దానాలు ఆగిపోయి ఉట్టి స్నానాలు మిగిలాయిప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మహా కుంభమేళా అనేది జీవితంలో ఒక్కసారి చూసే కార్యక్రమం. 2025 మహా కుంభమేళా 144 ఏళ్లకు వచ్చేది. పూర్ణ, అర్ధ కుంభానికి భిన్నంగా మహా కుంభమేళా ఉంటుంది. ఇది ప్రత్యేకమైనది. శక్తితో నింపుతుంది. లక్షలాదిమంది భక్తులు, సాధువులు, సన్యాసులు ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళలో స్నానాల చేస్తారు.ఈ కుంభమేళాలో ప్రత్యేకంగా నిలిచే అఖారాల గురించి తప్పక ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. భారతదేశంలో ఆక్రమదారులు, దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు అఖారాలు, సాధువులు హిందూ విశ్వాసాన్ని రక్షించడానికి వారి దంతాలు, గోర్లతో పోరాడారని చెప్తారు. మహా కుంభమేళలో కనపడే ఆరు అత్యంత, ప్రసిద్ధ అఖారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వీళ్ళు చాలా ప్రసిద్ధి చెందిన పురాతమైన అఖారాలు. వీళ్ళు శైవ సంప్రదాయానికి చెందిన వారు. శివుదుని రక్షకుడిగా, పరిరక్షకుడిగా ఆరాధిస్తారు.

నాగ సాధువులకు ప్రసిద్ధి చెందారు. ఒంటిపై బూడిదను పూసుకుంటారు. కొన్నిసార్లు శరీరంపై ఒక్క వస్త్రం తప్ప ఇంకేమీ ఉండదు.అఖారా సాధువులు ఆధ్యాత్మిక మేధోజ్ఞానోదయం పై దృష్టి పెడతారు. ఆధ్యాత్మికత, అభ్యాసం, సామాజిక కారణాలు ఇంకా ఎన్నో వాటిల్లో నిష్ణాతులైన సాధువులని వీళ్ళు తీసుకు వస్తారు. సన్యాసం గురించే కాదు జ్ఞానం, గ్రంథాల అధ్యయనం, బోధన గురించి కూడా వీరు చెప్తారు.ధ్యానం, యోగా, స్వీయ క్రమశిక్షణకు సంబంధించినది ఆధ్యాత్మిక అభ్యాసాల ద్వారా ఆత్మ అంతర్గత ప్రయాణం పై దృష్టి పెడతారు. వీరి సమూహం ఆదిశంకరాచార్యులచే నిర్వహించబడిందని.. కపిల మహామునిచే స్థాపించబడిందని చెప్తారు.కూడా శైవ సంప్రదాయాన్ని పాటిస్తారు. మహా కుంభ సమయంలో అఖారా సాధువులు ఆచారాలు, ఊరేగింపుల్లో పాల్గొంటారు. వినయం, భక్తితో వీరు జీవిస్తారు.విష్ణువుని ఆరాధిస్తారు. నిర్మోహి అఖారా సన్యాసులు శ్రీరాముని పట్ల భక్తికి ప్రసిద్ధి చెందారు. రామాయణ బోధనలతో జీవిస్తారు. భారతదేశంలో రామ మందిర ఉద్యమంలో కూడా భాగం అయ్యారు. నాథ్ సంప్రదాయంలో ఒక భాగం. శైవమతం, యోగా, తంత్ర సంప్రదాయాలను నమ్ముతారు. యోగి అయిన గురు గోరఖ్నాథ్ వంశానికి చెందిన వారు. యోగా, సన్యాసి అభ్యసల పట్ల అంకితభావానికి వీరు ప్రసిద్ధి చెందారు.

## పెట్టుబడులకు ఆహ్వానం

వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకు వచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర2047 ప్రణాళికలు... పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యూటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

**జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం :** దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందుగా జ్యూరిచ్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. పెద్దఎత్తున తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు.

**పర్యటన రెండవ రోజు:**
పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయుల్లో ఉందన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు.

**ఆసక్తి చూపిన 'మార్స్క్':** ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (GCC) ఏర్పాటుతో పాటు, నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు.

**ఎల్జీ కెమ్ :** దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా కోరారు. కార్ల్‌స్‌బెర్గ్ గ్రూప్: పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు.

**ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు:** అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.

**పర్యటన మూడవ రోజు :**

**గూగుల్ క్లౌడ్ :** సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు.

**పెట్రోనాస్ :** మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.

**పెప్సీకో :** ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు.

**బిల్‌గేట్స్‌తో భేటీ :** ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు.

**హిందుస్థాన్ యూనిలీవర్ :** ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని సీఎం అన్నారు.

**డీపీ వరల్డ్ :** ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

**ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు**
దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్‌చైర్మన్ ఆండ్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చించారు.అనంతరం సిఎం బృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి అర్ధరాత్రి తరువాత సిఎం ఢిల్లీ చేరుకున్నారు. మంత్రి లోకేష్ మరో రోజు అదనంగా దావోస్ లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం రేపు లోకేష్ తిరుగుప్రయాణం కానున్నారు. నాలుగవసారి సిఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన సంతృప్తినిచ్చిందని...రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# బచ్చా ఎవరో లుచ్చా ఎవరో తేల్చుకుందాం రా!?

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి
- పార్టీలకు అతీతంగా పథకాలు అందించాలి
- గ్రామ పంచాయతీల నిధులు విడుదల చేయకుండా ఎన్నికలకు ఎలా వస్తారో చూస్తాం
- శిలా ఫలకాలను బద్దలు కొట్టడం నాయకుని లక్షణమా!?



**జయభేరి, పరకాల, జనవరి 24:**

పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఐదేండ్లు ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదికే ఐదేండ్లలో రావాల్సిన వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం మూటకట్టుకుంది. ఎక్కడైన ప్రజలు ఇబ్బందులు పడతారు కష్టపడతారు కానీ కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలే ఆ ప్రభుత్వానికి ఎదురుతిరుగుతున్నారు. ప్రజలతో పాటు వాళ్లు పడుతున్న ఇబ్బందులను చూసి ఈరోజు మీడియా సమావేశం నిర్వహిస్తున్నాము. గతంలో ప్రజాపాలనలో డెబ్బై ఆరు ప్రశ్నలతో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఇప్పుడేమో మళ్లీ గ్రామసభల పేరుతో మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంపై ప్రజలు గ్రామాల్లో ఎదురుతిరుగుతున్నారుఅప్పుడెమో ఇండ్లు ఉన్నాయా బర్రెలు ఉన్నాయా బండి ఉందా మీ ఆస్తులెన్ని అని లెక్కలు తీసుకోని ఇప్పుడు మళ్లీ ఎందుకు ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారో చెప్పాలి. మేము పదేండ్లలో గ్రామాల్లో తిరిగాము ఎన్నడూ ప్రజలు మమ్మల్ని ప్రశ్నించలేదు. ఇప్పుడు ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలే ఈ ప్రభుత్వానికి ఎదురుతిరుగుతున్నారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు ఎందుకు పాల్గోనడంలేదు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను చూసి భయపడుతున్నారు. పరకాల ఎమ్మెల్యే గ్రామ సభలు వదిలేసి అమెరికాకెళ్తున్నాడు. వస్తున్నాడు కానీ జనాల్లోకి వెళ్లలేకపోతున్నాడు. మేము పరకాల నియోజకవర్గంలో 3000 ఇండ్లు ఇచ్చినం. అర్హులైన వారు ఏ పార్టీ అని చూడకుండా అందరికిచ్చాము. వరంగల్ లో ఓ ఎమ్మెల్యే మాట్లాడుతూ మా పార్టీ నేతలకు కార్యకర్తలకు ఇండ్లు ఇస్తాము అంటున్నారు. మాకు పార్టీలతో సంబంధం లేకుండా ఎవరికైన ఇవ్వండి మాకు అభ్యంతరం లేదు. మా ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేస్తే అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం జీవో తెచ్చి వాటిని ఆపేశారు. లబ్దిదారులు అందరూ హైకోర్టుకెళ్తే కోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేస్తూ వాళ్లకి ఇండ్లను ఇవ్వమని ఆదేశించింది. అయిన తీరు మార్చుకోకుండా ఇలానే వ్యవహరిస్తేమేము బీఆర్ఎస్ పార్టీ ఇండ్ల లబ్ధిదారులతో ధర్నాలు రాస్తోరోకులు చేస్తూ ప్రభుత్వంపై పోరాడుతాం.

కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుబంధును బొందపెట్టాడు. రైతుభరోసాకు రాం రాం చెప్పారు. మేము సిద్ధం చేసిన రైతుబంధు 7500 కోట్లను ఎవరికిచ్చారో ముఖ్యమంత్రి లెక్కలు చెప్పాలి. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి తూ తూ మంత్రంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మిగతా హామీలు మరిచారు. నేడు ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నారు. గ్రామ పంచాయితీలను ఆగం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. పెండింగ్ లో ఉన్న సర్పంచ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. సర్పంచ్ బిల్లులను విడుదల చేయకుండా పంచాయితీ ఎన్నికలకి ఎలా వెళ్తారొ చూస్తాం. పరకాలలో గెలిచిన ఎమ్మెల్యే ఈ ఏడాదిలో ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలి. నేను గతంలో తీసుకొచ్చిన వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఆపించేశాడు. పరకాలలో మంజూరు చేయించిన రోడ్లను నిర్మించకుండా అడ్డుకొని పనులు రద్దుచేశారు. గత ఏడాదిగా నిర్మాణ పనులన్నీ నిలిపివేయించాడు ఎమ్మెల్యే. కౌన్సిలర్లు వెళ్లి అడిగితే బెదిరిస్తున్నారంట. పరకాలకు పాత మున్సిపాలిటీ కార్యాలయంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎలా పెడతాడు నేను దానికోసం కార్యాలయ నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టాను దమ్ముంటే దాని నిర్మాణం చేపట్టు. నేను తెచ్చిన వాటికి ఉన్న శిలపలకాలను బద్దలు కొట్టియడం నాయకుడి లక్షణమా. నేను చేసిన సంక్షేమాభివృద్ధి పనులకు ఉన్న శిలఫలకాలని పగలకొట్టిస్తాడు. నన్ను బచ్చగాడని ఎమ్మెల్యే అంటున్నాడు దమ్ముంటే అంబేద్కర్ విగ్రహం దగ్గరకు దా బచ్చగాడు ఎవరూ లుచ్చగాడు ఎవరో తేల్చుకుందాం. నేను చెక్ డ్యాం లకోసం తెచ్చిన డెబ్బై ఐదు కోట్ల రూపాయల పనులను ఆపేశాడు. పరకాల ప్రజలకోసం నన్ను బచ్చాగాడన్న.. లుచ్చగాడన్న పడతాను కానీ పరకాల ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకొను. ఎమ్మెల్యే కు దమ్ముంటే సంవత్సర కాలంలో పరకాల నియోజకవర్గంలో నీ మార్క్ ఏంటో చెప్పాలి. కళ్యాణలక్ష్మీలో లంచాలు తీసుకుంటున్నారు రేషన్ కార్డుల మంజూరుకోసం లంచాలు తీసుకుంటున్నారు. పదేండ్ల పాలనలో నేను కానీ నా పార్టీ నేతలు పైసలు తీసుకోలేదు. కానీ మీరు ఇల్లు కడితే పైసలు అడుగుతున్నారు కళ్యాణ లక్ష్మీకోసం అడుగుతున్నారు. వీటిని మా పార్టీ శ్రేణులు అడ్డుకుంటారు. ఇప్పటితో ఆగకపోతే రోజూ ఆధారాలతొ పత్రికలకు ఎలక్ట్రానిక్ మీడియాకు అందచేస్తాం. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు మాజీ మార్కెట్ చైర్మన్ లు సొసైటీ చైర్మన్లు కమిటీ సభ్యులు, పరకాల,పరకాల పట్టణ, నడికుడ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

కోల్గూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెప్యాల రామయ్య మరణించిన విషయం తెలుసుకొని తాజామాజీ సర్పంచ్ మల్లం రాజు సతీమణి మల్లం సుమతి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట మల్లేశంగౌడ్, సత్తాగౌడ్, నర్సింలు గౌడ్, పుల్లయ్య, బైరయ్య, భాగిరెడ్డి, జనార్ధన్, గొడుగు, మల్లయ్య, లచ్చపతి, యాదగిరి లక్ష్మీనారాయణ మాజీ వార్డ్ నెంబర్ గొడుగు బాలకిషన్ నరేష్ గౌడ్ సాయి కుమార్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎవరు అధైర్యపడవద్దు అర్హులందరికీ అన్ని పథకాలు అందిస్తాం



**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకత పాటిస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం అర్హులందరికీ చేరవేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నాయకులు బుద్ధజల్లాలని చూస్తున్నారని గ్రామ సభలను వార్డు సభలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తునరని అన్నారు. ప్రజలు వారి మాటలను నమ్మక పథకాలకు దరఖాస్తు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.. గ్రామ సభలకు వార్డు సభలకు సహకరించిన అధికారులు పోలీసులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు మరియు 16వ వార్డు కౌన్సిలర్ దుర్గాప్రసాద్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమిని ప్రశాంత్ మంద నరేష్ పూల సత్యనారాయణ పెర్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభల్లో మగ్గబడుతున్న తెలంగాణ

- ప్రభుత్వ ఫెయిల్యూర్ కు ఇదే నిదర్శనం
- మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం

**జయభేరి, హైదరాబాద్:**

జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మండలం, మొగిలిపేట గ్రామసభలో మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని ములుగు జిల్లా, బుట్టాయిగూడెంలో కుమ్మరి నాగయ్య అనే దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడటం మనస్సు కలిచివేసింది. గ్రామ సభల్లో జరుగుతున్న ఇలాంటి వరుస ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన ఆ రైతన్న దుస్థితికి ప్రభుత్వమే కారణమని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితాను విడుదల చేయడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ఈనెల 26వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ, మరోవైపు గ్రామ సభల్లో విడుదల చేసిన జాబితా ఫైనల్ కాదని సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి చెప్పడం హాస్యాస్పదం. అలాంటప్పుడు నాలుగు రోజుల పరిమితి పెట్టి గ్రామ సభలు నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి?

గ్రామ సభల్లో విడుదల చేస్తున్న అర్హుల జాబితాకు ఉన్న విలువ ఏంది? 400 రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలను విజయవంతంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, చారిత్రక గణతంత్ర్య దినోత్సవం అయిన జనవరి 26న మరో మోసానికి సిద్ధమైందని విమర్శించారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

- గజ్వేల్ పట్టణం కు చేరుకున్న బైరాన్ పల్లి అమరుల జ్యోతి యాత్ర



**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు.

రాష్ట్ర మహాసభల సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన బైరాన్ పల్లి అమరుల జ్యోతిని బైరాన్ పల్లి నుండి గజ్వేల్ కి చేరుకున్న సందర్భంలో గజ్వేల్ పట్టణంలో ఘన స్వాగతం చెప్పడం జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంద బోయిన ఎల్లయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నాలుగవ రాష్ట్ర మహాసభలు పారిశ్రామిక వాడ సంగారెడ్డి పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా శనివారం రోజున జరిగే భారీ బహిరంగసభలో సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులతో నాలుగు రోజులపాటు సభలు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాల ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చర్చించి ప్రజా కార్మికుల రైతాంగ విద్యార్థి మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చర్చించడం జరుగుతుందని అన్నారు చివరి రోజున నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు అమరుల జ్యోతి యాత్రలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, రంజిత్ రెడ్డి, సంజీవులు, ప్రవీణ్, భరత్ ఉన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండ్ల స్వామి, మండల కార్యదర్శి రంగారెడ్డి, రాణి, వెంకటచారి, ఐలయ్య ,లింగం, రాజులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం



**జయభేరి, పరవాడ:**

ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాడచీపురుపల్లి ఎస్సీ కాలనీ లో వాడ చీపురుపల్లి మరియు ఊటగెడ్డ పాలెం గ్రామాల్లోని వృద్ధులకు ఎన్టీపీసీ సింహాద్రి సీజీమ్ సమీర్ శర్మ ,హోహర్ బీబీ పాత్ర ,మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీపీసీ సింహాద్రి సీజీమ్ సమీర్ శర్మ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ సింహాద్రి సీస్సార్ నిధులతో ఎన్టీపీసీ పరిసర ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులను చేస్తున్నామని, భవిష్యత్ లో అలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసి గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారి సభ్యుల స్వచ్చంద విరాళాలతో ఇలాంటి సహయ కార్యక్రమాలు చెయ్యడం అభినందనీయం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న అసోసియేషన్ వారికి తమ సహాయ, సహకారాలు ఎల్లపుడు ఉంటుందన్నారు. పరవాడ మాజీ ఎంపీపీ మసవరపు అప్పల నాయుడు మాట్లాడుతూ చుట్టూ పక్కల గ్రామాల అభివృద్ధికి ఎన్టీపీసీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పూజ, ఎంపీటీసీ జీ పుష్ప చంద్రరావు,చీపురుపల్లి ఎస్సీ అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ,వాడ చీపురుపల్లి , ఉటగెడ్డ పాలెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తా

- మున్సిపల్ చైర్మన్ అనితా రామకృష్ణ



**జయభేరి, పరకాల, జనవరి 24:**

పరకాల మున్సిపల్ పరిధిలోని మాదారం స్కూల్లో జరిగిన నాలుగవ రోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాలలో భాగంగా వార్డుల వారీగా 9,10,11,21లలో సభలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ పథకాలు అందరికీ అందేలా చూస్తామని లిస్టుల పేర్లు లేని వాళ్ళు మళ్లీ ఈరోజు అప్లై చేసుకోండి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుష్మ , మున్సిపల్ కౌన్సిలర్స్ బెజ్జంకి పూర్ణ చారి, పసుల లావణ్య, ఆర్పి జయంత్ లాల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పరకాల వెంకట భాస్కర్, అర్ ఐ దామోదర్, అగ్రికల్చర్ ఏ ఈ వో శైలజ, మున్సిపల్ అర్ వో రఘు, మున్సిపల్ ఆర్ ఐ రవి, మెప్మా సతీష్, హెల్త్ డిపార్ట్మెంట్ వారు, అర్ పి లు, అలాగే నాలుగు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు


- గ్రామసభలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి యాదవ్



**జయభేరి, వర్గల్, జనవరి 23 :**

ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా వంటి 4 పథకాలను అమలు చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్రం లో గ్రామాల వారీగా గ్రామ సభలు పెట్టి ఈ నాలుగు పథకాలకు లబ్ధిదారులను గ్రామ ప్రజల సమక్షంలోనే గ్రామసభలో ఎంపిక చేస్తున్నారు, కావున ఈరోజు వర్గల్ మండల్ మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఈ గ్రామ సభకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది, లబ్ధిదారుల జాబితాలో కొందరి పేర్లు రానందున గ్రామ సభలో కౌంటర్లు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబిక గారి సమక్షంలో గ్రామ ప్రజల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది, ఈ దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి అర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చడం జరుగుతుంది అని, అర్హులకు అందరికి ప్రభుత్వ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుందని అధికారులు ప్రజలకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల వివిధ శాఖల అధికారులు, మరియు మల్లారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు యాదగిరి, పిట్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, సతీష్, భాస్కర్, పాపయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హరీష్ సహకారంతో సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు గ్రామనికి చెందిన పురం ఆంజనేయులు S/O పోచయ్య కు 22,000/రూపాయలు మరియు గొడుగు పద్మ W/O స్వామి 19,500/ మరియు మల్లం మంగమ్మ w/o మల్లయ్య కు 9,000/ రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్,నాయకులు పురం ఆంజనేయులు,దామగాళ్ల ప్రభాకర్, పురం అనిల్,నిమ్మరాజ్ సత్తయ్య, గొడుగు సత్తయ్య,కుమ్మరి కిష్టయ్య, గొడుగు కిష్టయ్య, గొడుగు రఘుపతి, కమ్మరి రాం చంద్రం,నిమ్మరాజ్ నవీన్,గొడుగు నర్సిములు, అంతగౌని సత్తయ్య,జీడిపల్లి రాజు,మాసంపల్లి ఆంజనేయులు వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

- గుండ్లపోచంపల్లిలో రూ.6 కోట్ల 48 లక్షల నిధుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు
- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో రూ.6 కోట్ల 48 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలలో మూడింటిని నెరవేర్చారని తెలిపారు. ప్రభుత్వం జనవరి 26 నుండి రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడతాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో, మున్సిపాలిటీలలో సభలు నిర్వహించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్, మేడ్చల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా వివోఏల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

- సిఐటియు ఆధ్వర్యంలో ఏపిఎంకి వినతి పత్రాన్ని అందజేసిన వెలుగు వివోఎలు



**జయభేరి, పరవాడ :**

ఈనెల 27, 28, 29 తేదీలలో అనకాపల్లి కలెక్టర్ కార్యక్రమంల వద్ద జరగబోయే నిరసన కార్యక్రమానికి తమ డిమాండ్లు గురించి తాము పాల్గొంటున్నట్లు సమాచారం తెలుపుతూ పరవాడ ఏపిఎం రంగారావుకు వినతి పత్రాన్ని శుక్రవారం వెలుగు వివో ఏ ల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఓ వినతి పత్రాన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల వివోఏలు అందరూ నిరసనలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రస్తుతం ఉన్న వయస్సు కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, బకాయి పడ్డ ఆరు నెలల జీతాలు చెల్లించాలని, తమ పై రాజకీయ వేదింపులు ఆపాలని, లాంగ్ పెండింగ్ వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అన్ని సంఘాల వివోఏలు పాల్గొని శాంతియుతనంగా నిరసన చేపడుతున్నట్టు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల కోశాధికారి జీ వరలక్ష్మి, కే విజయ, పద్మ, సాయి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల పథకాలు నిరుపేద ప్రజలకు చెందాలి



**జయభేరి, శాయంపేట :**

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య, బహుజన సంక్షేమ సంఘం సంఘాల ఆధ్వర్యంలో RI, MPO కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా AYC, ABSF, BSS సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు (ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు) నిరుపేద ప్రజలకు చెందాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ పథకాలు అన్నీ కూడా గ్రామంలో సర్వే చేసినటువంటి రిపోర్ట్ ఆధారంగా నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూర్చే విధంగా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి ఈ పథకాలు వారికి అందేలా కృషి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనియెడల సబ్బండ వర్గాలను ఏకం చేసుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు (BSS) మొగ్గం సుమన్, ABSF జిల్లా నాయకులు నాలికె ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం(AYC) అధ్యక్షులు కొంగర విజయప్రకాష్, BSS నాయకులు బోల్లపెల్లి ప్రసాద్, నాగుల కుమారస్వామి, నాలికే రాజు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విజయవంతంగా పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన అనుచరులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కొన్ని రోజులుగా దావోస్ తదితర విదేశాలలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులను తెలంగాణ అభివృద్ధి కోసం సమకూర్చి రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు కృషిచేసిన సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాన్ని పాడి రైతులు వినియోగించుకోండి

- రావాడలో పశు ఆరోగ్య శిబిరంలో డా.రామకృష్ణ కీర్తి




**జయభేరి, పరవాడ:**

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా రావాడ గ్రామ పంచాయితీ ధర్మరాయుడు పేట గ్రామంలో నిర్వహించిన లేగదూడల మెగా శిబిరంలో 96 ఒంగోలు, జెర్సీ, హెచ్ ఎఫ్ మొదలగు జాతి లేగదూడలు పాడిరైతులు ప్రదర్శించారు. మేలుజాతి రకం ఆడపెయ్యల రైతులకు పాల కేన్ లను, బహుమతులను అందజేసారు.

ఈ శిబిరంలో పాల్గొన్న పాడిరైతులందరికీ మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, కాల్సియం టానిక్ లు, బలవర్ధక మందులు పంపిణీ చేసారు. పశుసంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్య నాలికలు ద్వారా మేలుజాతి ఆడపెయ్యాలను పొందవచ్చని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న ఈ పథకం పాడిరైతులు వినియోగించుకొని తమ పాలదిగుబడిని అభివృద్ధి చేసుకోవాలని విన్నవించారు.

పి.బోణంగి, ధర్మరాయుడుపేట గ్రామాలలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాలలో 582 పశువులకు, లేగదూడ లకు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు, పశువులకు చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించారు.

ఈ కార్యక్రమంలో రావాడ సర్పంచ్ మొటూరు సన్యాసి నాయుడు, వియ్యపు చిన్నా, కోన రామారావు, డైరీ డైరక్టర్లు, వార్డు మెంబర్లు, పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి, వాడ చీపురుపల్లి, లంకెలపాలెం పశువైద్యులు డా.సురేష్ కుమార్, డా.అశ్విని ప్రపుల్లా, పశు గణాభివృద్ధి సంస్థ పశువైద్యులు డా. సౌజన్య, డా.మౌలిక, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, సహాయకులు నూకరత్నం, బాలాజీ, భాస్కర్, పద్మ, లక్ష్మణ్, కృష్ణ, గోపాల మిత్రలు శ్రీను, సుబ్రమణ్యం, చిరంజీవి, సన్యాసి నాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కొంతమంది బిఆర్ఎస్ నేతలు

- గత పదేండ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా?



**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఏనాడైనా గజ్వేల్ నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకున్నారా ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా గజ్వేల్ కు వచ్చిన దాఖలాలు లేవని ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడు లేడని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో అధికారుల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందన్నారు.

నియోజవర్గానికి చెందిన కొంత మంది టిఆర్ఎస్ నేతలు తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నయా పైసా నష్టపరిహారం ఇవ్వకుండా ఇల్లు లేని నిరుపేదలుగ మార్చారన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా టిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని సర్దార్ ఖాన్ ఘాటుగా విమర్శించారు కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని తన వ్యక్తిగత కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రజల సమస్యలు తీర్చాలని ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో వహీద్, సమీర్, నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, గడిపల్లి శ్రీను, బోస్, జాకీర్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు




## ఒక్క రేషన్ కార్డు ఇయ్యని ఘనత బిఆర్ఎస్ ది..!

- అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం శోచనీయం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు
- టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి

**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమని, రేషన్ కార్డులపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులు అందరికి వర్తింపచేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని నాయిని యాదగిరి తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు, పట్టణాలలో వార్డు సభలు జరుగుతున్నాయని ఆయా పథకాలకు అర్హులైన వారు సభల వద్దకు వెళ్లి అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అన్ని పథకాల కోసం లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల్లోనే ఎంపిక చేస్తారని, అర్హత ఉండి జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నాయకుల విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని, సభల వద్ద ప్రజల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అర్హులు అందరికీ అందిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందుతున్నామని, 500 కు గ్యాస్ తీసుకుంటున్నామని, ఐదు నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచుకున్నామని నాయిని యాదగిరి గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేసి ఎప్పుడూ లేనివిధంగా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ప్రభుత్వం డబ్బులను జమ చేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ నాలుగు పథకాలను కూడా ప్రభుత్వం అర్హులకు అందజేసి విజయవంతంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, సంక్షేమ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎవరు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు గొప్ప లక్ష్యాయాలను నిర్దేశించుకోవాలి

- సిసిసి,నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో
- ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**జయభేరి, గజ్వేల్, జనవరి 24 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో సిసిసి కేరింగ్ సిటిజన్ కలెక్టివ్, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంపియుపిఎస్ ఆర్అండ్ఆర్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బాలిక విద్యా ప్రాముఖ్యత అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. అనంతరం వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్, మాట్లాడుతూ సిసిసి తరపున ఇలాంటి మంచి కార్యక్రమానికి తమ స్కూలు ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. సిసిసి కో ఆర్డినేటర్ శ్వేత, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకారం కోశాధికారి సుజాత మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం ను ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటామని తెలిపారు. బాలికలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించడం, వారి విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలకు ప్రోత్సాహం ఉంటే ఏ రంగమేదైనా దూసుకుపోగలమని నేటి మహిళలు నిరూపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి సి సి దుర్గయ్య, రిపోర్టర్ బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం




**జయభేరి, శాయంపేట :**

శాయంపేట మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదుల తో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# చద్మల్ తండాలో దొరికిన నకిలీ నోట్లు



జయభేరి, గాంధారి :

గాంధారి మండలం చద్మల్ తండా గ్రామపంచాయతీలో సంక్రాంతి సందర్భంగా జరిగే లక్ష్మమ్మ జాతర అయిపోయిన తర్వాత, అట్టి ప్రదేశంలో దొంగ/ఫేక్ కరెన్సీ నోట్లు వచ్చాయని, గ్రామస్తుల ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు గాంధారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయనైనది. కేసు దర్యాప్తులో భాగంగా చద్మల్ తండ నందు ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా లక్ష్మమ్మ జాతర జరగబడుతుంది. జాతర అయిపోయిన తర్వాత గుడి నందు మిగిలిన డబ్బులను అవసరం ఉన్నవారికి వడ్డీ రూపంలో ఇచ్చిన సందర్భంలో లక్ష్మమ్మ గుడి నందు క్యాషియర్ గా పని చేసే మాండ్ గోపాల్ తండ్రి సరిచంద్, నివాసం చద్మల్ తండా అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మాలి రవీందర్ తండ్రి జాలం సింగ్ తో కలిసి గుడి డబ్బులు వేరే వాళ్ళకి మిత్తికి ఇచ్చే సందర్భంలో కొన్ని 500/ రూపాయల కట్టనందు కొన్ని 500/ రూపాయల నకిలీ నోట్లను కలిపి ఇవ్వడం జరిగింది. అదే క్రమంలో కొన్ని దొంగ నోట్లను సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్సై ఆంజనేయులు ఫిర్యాదు దారుల దగ్గర నుండి కొన్ని దొంగ నోట్లను స్వదీన పర్చుకొని ఆ తర్వాత మాండు గోపాల్ మరియు మాలి రవీందర్ లను విచారించగా, వాళ్లు దొంగ నోట్లు తీసుకువచ్చారని, దొంగ నోట్లు కలపగా వచ్చిన డబ్బులను చెరిసగం పంచుకుందామని ఒప్పుకొని, అట్టి దొంగ నోట్లను డప్పు తండాకు చెందిన బడవత్ సంగ్రామ్ తండ్రి పాసు నాయక్ అనే వ్యక్తి వాళ్ళకి ఇచ్చి ఈ నకిలీ డబ్బులను చలామణి చేయగా వచ్చిన డబ్బులను తనకి సగం ఇవ్వాలని తెలిపినడాని, బడవత్ సంగ్రామ్ తండ్రి పాసు నాయక్ కూడా అదుపులోకి తీసుకొని విచారించగా సంగ్రామ్ కు గత కొన్ని నెలల క్రితం, నిజాంబాద్కు చెందిన తిరుపతి అలియాస్ రాజు అనే ఒక వ్యక్తి పరిచయం అయ్యాడని అతనితో ఫోన్లో మాట్లాడగా నా వద్ద నకిలీ నోట్లు ఉన్నాయని నమ్మించినాడు, అవి చాలా మందికి చలామణి చేస్తే డబ్బులు బాగా సంపాదించవచ్చు. బాగా లాభాలు కూడా వస్తాయని అతను చెప్పడంతో ఇట్టి విషయాన్ని పోచారం తండకి చెందిన మూడు రవీందర్ కు మరియు అలాగే కౌనాపూర్ సోమ్లానాయక తండాకి చెందిన ధరవత్ చందర్ కూడా తెలుపగా వాళ్లు కూడా సరే అని ఒప్పుకోవడంతో సంగ్రామ్, రవి, చందర్ ముగ్గురు కలిసి నిజాంబాద్ కు వెళ్లగా అక్కడ మరొక ముగ్గురు వ్యక్తులు కారులో వచ్చి వారిని పరిచయం చేసుకోగా వారి పేర్లు తిరుపతి రాజు, మగ్గిడి కిషన్ వెంకట్, రామ్ టెంకి భాను ప్రసాద్ లో నిజాంబాద్ లో కలసి మాట్లాడుతూ ఒక అసలు నోట్ ఇస్తే దానికి బదులు నాలుగు నకిలీ నోట్లు ఇస్తానని బేరం కుదుర్చుకొని, సరే అన్న తర్వాత సంగ్రామ్ రవి చందర్ తెచ్చిన లక్ష ఇరవై వేల రూపాయలు వాళ్లకి ఇవ్వగా, వాళ్లు ఐదు లక్షల ఇచ్చినామని తెలుపగా, సరే అని ఒప్పుకొని వారి వద్ద నుండి 5,00,000/ నకిలీ నోట్లు ఉన్న బ్యాగ్ తీసుకొని వీళ్ళు ఇంటికి వచ్చిన తర్వాత చెక్ చేసుకోగా అవి దాదాపు రెండు లక్షల నకిలి నోట్లు మాత్రమే ఉన్నాయి. మేము మోసపోయమ్ అని గ్రహించి ఇవన్నీ ఎలా అయినా చలామణి చేయాలని ఉద్దేశంతో సంగ్రాం అనే వ్యక్తి మాలి రవితో ఉన్న స్నేహబంధం ద్వారా మాలి రవితో ఒప్పందం చేసుకొని, సంగ్రామ్ దగ్గర నుంచి మాలి రవి మూడు కట్టలు అనగా దాదాపు లక్ష రూపాయలు తీసుకొని, దాని నుండి ఒక 20 వేల రూపాయల నోట్లను క్యాషర్ గా ఉన్న మాండు గోపాల్కు ఇవ్వగా, ప్రజలకు మిత్తికి ఇచ్చే సందర్భంలో ఒక 500 రూపాయల కట్టలో ఒకటి లేదా రెండు నోట్లు నకిలీ 500/ రూపాయల నోట్లను కలుపుతూ పంపిణీ చేయడం జరిగింది. అయితే ఇట్టి నోట్లను నిర్మల్ జిల్లాకు చెందిన తిరుపతి అలియాస్ రాజు అనే వ్యక్తి అలాగే విజయవాడకు చెందిన జగన్ అలియాస్ రాము అనే వ్యక్తుల ద్వారా అందినట్లు విచారణ లో తేలింది. నేరంలో భాగస్తులైన 1. మాండు గోపాల్, 2. మాలి రవీందర్ 3. బడావత్ సంగ్రామ్ 4. మూడు రవీందర్ 5. ధరావత చందర్ 6. మగిడి కిషన్ 7. రామ్ టింకి భాను ప్రసాద్ లను ఈరోజు అరెస్టు చేసి రిమాండ్కు పంపుతున్నాము. విచారణలో భాగంగా నేరస్థుల వద్దనుండి 9 మొబైల్ ఫోన్లను, ఒక బైకును మరియు 1,45,500/ విలువగల 500 రూపాయల 291 నకిలీ నోట్లను, 31400/ రూపాయల విలువ గల 200 రూపాయల 157 నకిలీ నోట్లు స్వాధీన పరచుకోనైనది. మిగతా నోట్లో ను నేరస్తులు కాల్చివేయడం జరిగినది. నేర విచారణలో చాకచక్యం ప్రదర్శించి నేరస్తులను పట్టుకున్న సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్సై ఆంజనేయులు, టెక్నికల్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఐడి పార్టీ కానిస్టేబుల్ రవికుమార్, సాయిబాబా, గాంధారి హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డిని, మరియు సిబ్బంది బంతిలాల్, సుబాష్ మిగతా సిబ్బంది. అందర్నీ జిల్లా ఎస్పీ సింధు శర్మ గారు అభినందించినారని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు గారు తెల్పవైనది.



## చికిత్స పొందుతూ తెలుగు అధ్యాపకురాలు మృతి

జయభేరి, జనవరి 24:

రామకుప్పం మండల కేంద్రం లో ఉన్న గోల్డెన్ వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యా పాఠాలు నేర్పిస్తున్న తెలుగు అధ్యాపకురాలు ఆశా కుమారి(40) చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుది శ్వాస విడిచారు. గ్రామం రాజుపేట రోడ్డు విషయం తెలుసుకున్న తోటి ఉపాధ్యాయ బృందం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు పిల్లలకి క్రమశిక్షణతో విద్యాపాటలు నేర్పేవారని అందరిలో ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, తీరని లోటు అని తెలియజేస్తూ ఉపాధ్యాయ బృందం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సంతాపం తెలియజేశారు

## జాతీయ బాలిక దినోత్సవం

■ సీడీపీఓ విజయ కుమారి




జయభేరి, జనవరి 25,:

శుక్రవారం జరిగిన జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బాలిక దినోత్సవం చేయటం జరిగింది మరియు రవనాపల్లి గర్ల్స్ స్కూల్ లో గర్ల్ చైల్డ్ డే ప్రోగ్రామ్ చేయడమైనది పిల్లలకు చదువు యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి చదువు లో ,ఆరోగ్యం లో బాగుండాలి మంచి పోషకాహారం తీసుకోవాలి అన్ని రంగాలలో మెలకువ కల్గి ఉండేలా ప్రోత్సహించటం మరియు వారిని ఉత్సాహం గా ఉంచేలా బాలల దినోత్సవం గుర్తుండేలా సిగ్నేచర్ క్యాంప్ చేయిపించడం జరిగింది. పిల్లల్లు చాలా సంతోషించారు ఈ కార్యక్రమం లో స్కూల్ పిల్లలు అంగన్వాడీ కార్యకర్తలు ,నలుగురు సూపెర్వైసర్ లు, టీచర్ లు, సిఆర్పీ భాను, ఏంఈఓ. రాంబాబు. సీడీపీఓ. విజయ కుమారి పాల్గొనటం జరిగింది.




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

■ కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీకార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య వెల్లడి

జయభేరి, టేకులపల్లి :



టేకులపల్లి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన నిర్ణయాత్మకథలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదున్నర లక్షల మంది నిరుపేదలకు మొదటి దఫాలో ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రావణ కాష్టంలా మారిందని, ప్రజాపాలన గాలికి వదిలి అక్రమార్జనే ధ్యేయంగా బీ.ఆర్.ఎస్ నేతల పాలన సాగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే, జీర్ణించుకోలేని బీ.ఆర్.ఎస్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల చిల్లర మల్లర ఘర్షణలు చేస్తూ, తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, పేదలకు అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం మండల తహాశీల్దార్ నాగ భవానితో కలిసి మండల వ్యాప్తంగా 131 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇస్లావత్ రెడ్యా నాయక్, మూడ్ సంజయ్, తౌడోజు చిన్న భిక్షమయ్య, గణేష్, మాజీ సర్పంచ్ బోడ సరిత, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తాటి పాముల సురేష్, బోడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, జిల్లా మహిళా నాయకురాలు బండ్ల రజినీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు

# బండమీది చందుపట్లలో ప్రజాపాలన గ్రామసభలు ఏర్పాటు

■ నూతన మండల కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు

జయభేరి, జనవరి 24,:



ములుగు:శుక్రవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో తహసీల్దారు కార్యాలయంను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలసి ప్రారంభించారు. అంతకుముందు 33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోదాంను మంత్రులు ప్రారంభించారు. ములుగు మండల పరిధిలోని మల్లంపల్లి, రామచంద్రాపురం, భూపాల్నగర్, మహ్మద్ గౌస్ పల్లి దేవనగర్, శ్రీనగర్, శివతండా, ముద్దు నూరు తండా, గుర్తూరు తండా, కొడిశలకుంట పంచాయతీ లతో మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయబడినదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్నేని రవీందర్ రావు డీసీసీబీ, చైర్మన్ వరంగల్, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, బొక్కా సత్తిరెడ్డి, చైర్మన్ పీఏసీఎస్ ములుగు, మర్రి రాజు యాదవ్, ప్యాక్స్ ములుగు వైస్ చైర్మన్, సర్దార్ సింగ్, డీసీఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సుకన్య సమృద్ధి ఖాతా

జయభేరి, జనవరి 24 :



అల్లూరి జిల్లా(పాడేరు)రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం లో అన్ని పంచాయతీలో ఉన్న గ్రామ ప్రజల తల్లిదండ్రులు సుకన్య సంవృద్ధి ఖాతా ఒక అమ్మాయికి ఒకే ఖాతా తెరవాలి.తల్లి దండ్రులు గరిష్ఠంగా ఇద్దరు అమ్మాయిలకు కోసం ఈ ఖాతా తెరవ వచ్చు. కవలల విషయంలో ఈ సౌకర్యం మూడవ అమ్మాయికి కూడా ఈ ఖాతా తెరవ వచ్చు ఈ ఖాతా కోసం కనీస డిపాజిట్ మొత్తాన్ని రూ.1000/గరిష్ఠం సంవత్సరానికి రూ.1,50,000 వరుకు డిపాజిట్ చేయావచ్చు. ఈ ఖాతాలో డబ్బును 14 సంవత్సరాలు ఉంచ వలసి వుంటుంది. ఈ ఖాతా కోసం సంవత్సరానికి ఉన్న డబ్బుని సంవత్సరానికి వడ్డీ రేటు 8.1% వార్షికమును బట్టి మారును. సుకన్య సంవృద్ధి ఖాతాకి పాస్ బుక్ సౌకర్యం ఉంది. ఈ ఖాతాలో జమ చేసిన మొత్తానికి అదాయ పన్ను చట్టం సెక్షన్ 80C కింద గరిష్ఠంగా రూ.1,50,000/ వరకు పన్ను మినహాయింపు ఉంది. బాలిక జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల చిరునామా రుజువు, తల్లిదండ్రుల గుర్తింపు రుజువు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు.




## అర్హులు కు సంక్షేమ పథకాలు అందిస్తాం

■ నందికొండ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ

జయభేరి, జనవరి 24:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ 8వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రైతు భరోసా,ఉచిత విద్యుత్తు,సబ్సిడీ గ్యాస్,తదితర అంశాలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు,సంక్షేమ పథకాలకు ఈనెల 21 నుంచి,24 వరకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం,జరిగింది,ఈ గ్రామ సభలలో దరఖాస్తులు చేసుకొని వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు, 12 వార్డులలో ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు కమిషనర్ దండు శ్రీను నందికొండ మున్సిపాలిటీలో గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12 వార్డులలో ప్రశాంతంగా ముగిసిందని నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు,12 వార్డులలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు కాకుండా ఈ గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లకు 172 దరఖాస్తులు,కొత్త రేషన్ కార్డుల కోసము,156 దరఖాస్తులు,రేషన్ కార్డులలో సభ్యుల నమోదు కోసం 287 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



జయభేరి, జనవరి 24, కాప్రా :

దావోస్ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, తన అనుచరులతో తరలివెళ్లి శంషాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు.రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులుసాధించారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం హోదాలో రేవంత్ రెడ్డి విదేశీ నిధులను రాబట్టడంలోవిజయవంతమయ్యారన్నారు.దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. దావోస్ పర్యటనతో రాష్ట్రానికి భారీగాపెట్టుబడులతో పాటు ప్రత్యక్షంగా,పరోక్షంగా 49,500 ఉద్యోగాలు కూడావస్తాయన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం అంగనవాడి కేంద్రంలో



జయభేరి, జనవరి 24:

జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చేగుంట మండల రెడ్డిపల్లి కాలనీ సెంటర్లో ఘనంగా ఈ ప్రోగ్రాం జరిపించడం జరిగింది అంగన్వాడి టీచర్ సురేఖ ఆయమ్మ చాలామంది తల్లులు బాలికలు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

## ఆర్టీసి డ్రైవర్లను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి



జయభేరి, జనవరి 24,

మక్తల్ లో నేడు ఆర్టీసి డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్ స్టాండ్ లో ఆర్టీసీ డ్రైవర్లను, ఉద్యోగులు, ఘనంగా సన్మానించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి .అనంతరం ఎమ్మెల్యే ఆర్టీసీ డ్రైవర్లు,కార్మికులు, ప్రయాణికులతో కలసి స్థానిక బస్ స్టాండ్ లో టీ తాగుతూ ఆర్టీసీ కార్మికులు, డ్రైవర్లతో మాట్లాడడం జరిగింది..మమ్మల్ని గుర్తించి ఆర్టీసీ దినోత్సవ సందర్భంగా సన్మానించి నందుకుగాను ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన డ్రైవర్లు.ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ సింగ్, గొల్లపల్లి నారాయణ, నాగేశ్వర్ రావు, వాకిటి భాస్కర్,శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా సాగుతున్న ఉపాధ్యాయుల కౌన్సిలింగ్

జయభేరి, జనవరి 24,

స్పౌజ్ బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లాకు వచ్చిన 143 మంది ఉపాధ్యాయ దంపతుల కౌన్సిలింగ్ స్థానిక అంబేద్కర్ స్టేడియంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. 317 జీవోలో భాగంగా వివిధ జిల్లాలలో పని చేస్తున్న భార్యాభర్తలిద్దరూ ఒకే జిల్లాకు అలాట్ కాబడి నేడు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి.యస్ జనార్దన్ రావు పకడ్బందీ ఏర్పాట్లు చేసి అత్యంత పారదర్శకంగా జియో ట్యాగింగ్ ద్వారా స్పౌజ్ కేటాయింపులు జరిపారు. కౌన్సిలింగ్ నిర్వహణ పట్ల స్పౌజ్ ఉపాధ్యాయ దంపతులు, పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి సంఘ నాయకులు ముసుకు తిరుపతిరెడ్డి కేతిరి శ్రీనివాస్ రెడ్డి, కేతిరి జీవన్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి శ్యాంసుందర్, లక్ష్మణరావు, పవన్, లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి నాగరాజు అన్నాడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ బహదూర్ వెంకట రామ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే



జయభేరి, జనవరి 24, కాప్రా :

మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాజ బహదూర్ వెంకట రామ్ రెడ్డి విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూరాజ బహదూర్ వెంకట రామ్ రెడ్డి జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు.ఆయన అడుగజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.అనేక సేవ కార్యక్రమాలు చేపట్టిన ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి,బిఆర్ఎస్ పార్టీనాయకులు నీలం రెడ్డి,సంఘం అధ్యక్షుడు కాసం రాజీ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడీ,నాయకులు ధర్మ రెడ్డి,రవీందర్ రెడ్డి,కాసం మహిపాల్ రెడ్డి, శైలిస్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ ను దర్శించుకున్న కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం




జయభేరి, జనవరి 24, కాప్రా :

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పరిధిలోని జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ అనంతరం బాబాను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాబా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ గ్రంథాల మాజీ చైర్మన్ ఆగిరు రవి గుప్త కుమార్, ఎర్రోళ్ల జగన్,నరసింహ, సులేందర్,మాస్టర్ ఆంజనేయులు,రియాజ్,కృష్ణ తదితరులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్



జయభేరి, జనవరి 24:

ఉట్నూర్ మండలం సాలెవాడ(కె) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తులసి రామ్ తో కలిసి పలువురు బీఆర్ఎస్ బీజేపీ నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లో కి ఆహ్వానించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజాపాలనను చూసి బీజేపీ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారు.

# నారాయణ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

- పీడీ.ఎస్.యూ డిమాండ్
- సూసైడ్ లకి వేధింపులే ప్రధాన కారణం

జయభేరి, తాడిపత్రి:




ఇంటర్మీడియట్ బోర్డుని మంత్రి నారాయణ కి అప్పగించిన మంత్రి లోకేష్. విద్యార్థుల అభివృద్ధి కాకుండా పరోక్షంగా విద్యార్థుల బలిని కోరుకుంటున్నా డబ్బు రుచి మరిగినమంత్రి నారాయణ కళాశాలలో ఫీజు రెగ్యులరేషన్ కమిటీ నిబంధనలు తుంగలో తొక్కినారని కణేకల్ మండలంలో పత్రిక సమావేశం లో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోములదొడ్డి దగ్గర ఉన్నటువంటి నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి ఫీజులు ఒత్తిడి భరించలేక కాలేజ్ మూడో అంతస్తు భవనం నుంచి దూకి చనిపోవడం జరిగింది. అంతే కాకుండా విద్యాసంస్థలు మొదలైనప్పటినుండి విద్యార్థుల మరణాలు పరంపర కొనసాగుతుండటం జరుగుతోంది ఇంత జరుగుతున్నప్పటికీ నారాయణ విద్యాసంస్థలకు ప్రభుత్వం యొక్క అండ దండలు పుష్కలంగా ఉండటమే ప్రధాన కారణం ఎన్నో ప్రభుత్వాలు మారాయి కానీ నారాయణ విద్యాసంస్థల తీరు మారలేదు కనుక ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇటువంటి విద్యా సంస్థల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా కోరుతున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరిస్తున్నాం తద్వారా గత ప్రభుత్వాలకు పట్టినటువంటి గతే ఈ ప్రభుత్వానికీ పడుతుందనీ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమం లో పీడీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా కార్యదర్శి బాబా పకృద్దీన్ పీడీ.ఎస్.యూ నాయకులు పవన్ కుమార్ సంతోస్ మహమ్మద్ గౌస్ ముస్థాప రాజశేఖర్ రెడ్డి ప్రతాప్ ఈనాయక్,జాపర్ సాద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత 13 మంది అరెస్ట్

జయభేరి, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల :



కంచికచర్ల పోలీసు స్టేషన్ పరిధిలో గురు, శుక్రవారాలలో పోలీసులు వహనాల తనిఖీ లలో భాగంగా రెండు వేర్వేరు చోట్ల 10 కేజీల గంజాయిని, ఒక కారు, రెండు బైక్ లను, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని 13 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు నందిగామ ఎసిపి ఎబిజీ తిలక్ తెలిపారు. శుక్రవారం నాడు కంచికచర్ల పోలీసు స్టేషన్ లో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయి, వాహనాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముఠాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో గంజాయి రవాణా కేసులలో ఉన్నవారిపై ఖచ్చితంగా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంచికచర్ల మండలంలో ఎక్కువగా ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులకు గంజాయి మూలాల లేకుండా చేస్తామని తెలిపారు. అదే సమయంలో గత వారం పదిరోజులు నందిగామ, చిల్లకల్లు పోలీసు స్టేషన్ లో పరిధిలో దాదాపు ఐదు వందల కేజీల గంజాయిని, పలు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కంచికచర్ల కు సంబంధించిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం పరిటాల శివారు ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ లో ఒక కారును ఆపి అనుమానాస్పదంగా ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఈ గంజాయిని వారు చిన్న చిన్న పోట్లాట కొడుతున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆరు కేజీల గంజాయి, ఒక కారు ఏడుగురు వ్యక్తులను ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే శుక్రవారం నాడు ఉదయం జుజ్జూరు రోడ్డులో వాహనాలను తనిఖీ చేపట్టగా రెండు బైక్ లపై ఆరుగురు వ్యక్తులు పోలీసులను చూసి పరారీ అయ్యేందుకు ప్రయత్నించారని, వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయిని, రెండు ద్విచక్ర వాహనాలను, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రెండు కేసులు పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 2.5 లక్షలు అని తెలిపారు. రెండు సంఘటనలకు సంబంధించి కేసులు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎసిపి ఎబిజీ తిలక్ తో పాటు నందిగామ రూరల్ ఇన్చార్జి సిఐ మరియు నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు, కంచికచర్ల, వీరులు పాడు ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవం

జయభేరి, జనవరి 24:



జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. షేక్. ఖాదర్ వలీ .డి ఎల్ ఏ టి ఓ శుక్రవారం ఆత్మకూరు పట్టణము లోని ఏపీ ఆర్ జి ఎస్ నందు జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవము సందర్భంగా సమావేశము నిర్వహించి ఈ సంవత్సరం జాతీయ బాలికల దినోత్సవం. ఆడపిల్ల దేశానికి గర్వకారణం అని మనదేశంలో బాలికల సమగ్ర అభివృద్ధికి 'గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో కేంద్రం ఓ కార్యక్రమం తెచ్చిందని బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోందని .వాటిల్లో భాగంగానే ప్రతి ఏటా జాతీయ బాలికాదినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోందని తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు.అక్షరాస్యత కూడా పురుషులలో 83శాతంఉండగా,మహిళలో 70శాతం మాత్రమే ఉంది. మూఢ నమ్మకాల వల్ల,వరకట్నం,సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలు వల్ల ఆడపిల్లలని కనడానికి తల్లిదండ్రులుభయపడుతున్నారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి, లింగ వివక్షనురూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేవి బాలికల దినోత్సవం లక్ష్యాలుగా ఉన్నాయని మరో వైపు బాలికలపై నానాటికీ లైంగికంగా వేధింపులుపెరుగుతున్నాయని బాలిక సాధికారత వస్తేనే మహిళా సాధికారత వస్తుంది.అందుకు విద్యే ఏకైక మార్గమని,బాల్య వివాహాలు నియంత్రణ చేయాలని తెలియజేశారు. ఈ సమావేశములో యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ . షేక్. ఆస్మా, సుధాకర్. ప్రిన్సిపాల్ . కామేశ్వరి, ఉపాధ్యాయిలు, ఎస్ టి ఎస్, ఎస్ టి ఎల్ ఎస్, ఏఎన్ఎంఎస్ . ఆశ వర్కర్స్ విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభ డిమాండ్

జయభేరి, తాడిపత్రి కుల్లాయప్ప :




నారాయణ కాసుల వేటలో మరో విద్యార్థిబలి ఇన్ని ప్రాణాలు బలైపోతున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ఆర్ఐఓనారాయణ విద్యాసంస్థల్లో కాసుల పంటకి బలైపోతున్న విద్యార్థుల జీవితాలు. తల్లిదండ్రుల ఇంట్లో చితి మంటలువిజ్ఞానం మరియు చదువు నేర్పిస్తున్నామని పేరుతో విద్యార్థుల పైన తీవ్ర వత్తిల్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలుఅంబేద్కర్ విగ్రహం దగ్గర ఉరి తాళ్లతో విద్యార్థి సంఘాల నాయకులు నిరసన.అనంతపురం నగరంలోని నిన్నటి రోజున నారాయణ జూనియర్ కళాశాలలో ఫీజుల వత్తిళ్లు భరించలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా PSFI జిల్లా కార్యదర్శి ప్రతిభ AISO రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ యాదవ్ వారు మాట్లాడుతూ నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం MPC చదువుతున్న చరణ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దీని మీద పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం నారాయణ కార్పొరేట్ విద్యాసంఘాలు ఫీజుల వేటకు బలవుతున్న విద్యార్థి విద్యార్థినీలు కనీసం ఈ రోజున స్థానిక సౌకర్యాలు కూడా కల్పించకుండా ర్యాంకుల కోసం పరిగెడుతున్న నారాయణ విద్యా సమస్త లు ప్రతిరోజు ఎగ్జామ్ పేర్లతో విద్యార్థులకు ఒత్తిడి చేయడం. కేవలం ఈ రోజున ఒక మనిషి 8 గంటల పనిచేయగలరు కానీ ఈ రోజున విద్యార్థులను ఉదయం ఐదు గంటలకు నిద్రలేపి రాత్రి 11 గంటల వరకు చదువు చదువు అన్న పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారు .గతంలో విద్యాధికారులకు తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన కేవలం అధికారుల టేబుల్ లోకి మాత్రమే పరిమితం విద్యార్థులకు న్యాయం చేయలేని విద్య అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మౌనిక, గంగాధర్ నవీన్ఈశ్వర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆలయంలో అపచారం

జయభేరి, కరీంనగర్ :

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా భక్తులు గర్భగుడి వరకు వెళ్లి లోపల ఉన్న స్వామివారిని దర్శించుకుంటుంటారు. గర్భగుడిలోకి వెళ్లాలంటే ప్రత్యేక ఆచారాలు, వ్యవహారాలు ఉంటాయి. పైగా.. ఆలయంలో ఫొటోలు, వీడియోలు కూడా తీయనివ్వరు. అలాంటిది కాళేశ్వరంలోని ముక్తేశ్వర ఆలయంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఏకంగా ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. అదికూడా గర్భగుడిలో. ఇందుకోసం.. దర్శనానికి వచ్చిన భక్తులను బయటే నిలిపేసి.. గుడి తలుపులు మూసేయటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను ఆపేసి మరీ.. ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అపచారం జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బ తీశారంటూ తిట్టిపోస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యలైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఒకవేళ వాళ్లు తీస్తున్న ఆల్బమ్ ఆధ్యాత్మికమైనదే అయినా.. కాళేశ్వర ఆలయ ప్రాముఖ్యతను చాటిచెప్పే పాటో, డాక్యుమెంటరీనో అయినా.. భక్తులు దర్శించుకునే సమయంలో తీయటమేంటని ప్రశ్నిస్తున్నారు. భక్తుల రద్దీ లేని రోజుల్లోనో, గుడి మూసేసిన తర్వాత సాయంత్రం సమయంలోనో షూటింగ్ తీసుకోవచ్చు కదా అని రకరకాల కామెంట్లు చేస్తున్నారు. మరి.. ఈ షూటింగ్ ఆలయ అధికారుల పర్మిషన్ తీసుకుని చేస్తున్నారా.. లేదా సిబ్బంది పెత్తనంతోజరిగిందా అన్నఅనుమానాలు కూడా తలెత్తుతున్నాయి.



## సర్వేపై మండల అధికారులతో సమీక్ష సమావేశం

జయభేరి, జనవరి 24:

మండల కేంద్రమైన చేజర్ల గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం 11.00 గంటలకు ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, నెల్లూరు వారిచే మండల పరిషత్ కార్యాలయం . చేజర్ల గ్రామ సచివాలయం పర్యటించి ఎంఎస్కేలతో సర్వే , మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, కమ్యునిటీ అసెట్స్ సర్వే మొదలగు విషయాలపై సచివాలయ సిబ్బందిని సమీక్షించి తగు సూచనలు జరీ చేసియున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయ లలిత. పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్ళ లో మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీ




జయభేరి, జనవరి 24 :

జగ్గయ్యపేట పట్టణ పరిధిలో గల పలు హోటళ్ళ లో మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించుట జరిగినది. దీనిలో భాగంగా కాకతీయ రెస్టారెంట్, వెంకట సాయి హోటల్,ఎన్,హోటల్ ,ఆంధ్ర కేఫ్ హోటళ్ల నందు తనిఖీ నిర్వహించగా, పాడైన, నిల్వ ఉన్న చికెన్, మటన్, పన్నీరు, మంచూరియా లను గుర్తించి, వాటిని వెంటనే చెత్త బుట్టలో వేయుట జరిగినది. ప్రజల ఆరోగ్యంతో చాలగాటమాడిన, మరలా ఇది పునారావృతం అయినచో కఠిన చర్యలు తీసుకొనుట జరుగునని సంబందిత యాజమానులను హెచ్చరించుట జరిగినది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. రాంబాబు, శానిటేషన్ మేస్త్రీలు, వార్డు శానిటేషన్ కార్యదర్శులు, పురపాలక సిబ్బంది పాల్గొనుట జరిగినది. కమిషనర్,జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ ని కలిసిన చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ




జయభేరి, జనవరి 24 :


మన జగ్గయ్యపేట నగరంలో నిర్మించబోయే చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహ నిర్మాణ ఏర్పాటు అనుమతి కొరకు జగ్గయ్యపేట నగర ప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్రకి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ ఉత్సవ కమిటీ మరియు హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో వారిని కలిసి విగ్రహ ఏర్పాటు కొరకు వినతి పత్రం అందిచడం జరిగింది.శివాజీ మహారాజు యొక్క విగ్రహం తొర్రగుంటపాలెం చౌరస్తాలో ఏర్పాటు చేయాలని గతంలోనే తెలియజేయడం జరిగిందన్నారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి కమిటీ ప్రతినిధులకు మన సూచనలు సలహాలు అందిస్తానని తెలిపారు.

## ఇన్చార్జ్ చైర్మన్ ఆకస్మిక పర్యటన



జయభేరి, పాలకొండ :

పాలకొండ నగర పంచాయతీ ఇంచార్జ్ చైర్పర్సన్ గా బాధ్యతలు తీసుకున్న పల్లా ప్రతాప్ స్థానిక 19వ వార్డులో ఆకస్మిక పర్యటన చేశారు 19 వార్డులో గల సమస్యలను స్థానిక ప్రజలతో మాట్లాడి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు ఈ పర్యటన తెలుసుకున్న ప్రజలు సంతోషంగా ఫీల్ అయ్యారు.






## అఖండ-2లో నాయికగా..

'భీమ్లానాయక్'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన మలయాళ సోయగం సంయుక్తమీనన్ ఆ తర్వాత వరుస సినిమాలతో తెలుగులో బిజీగా మారింది. ప్రస్తుతం ఈ భామ టాలీవుడ్‌లో మూడు చిత్రాల్లో నటిస్తున్నది. తాజాగా ఆమె మరో భారీ ఆఫర్‌ను దక్కించుకుంది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ2: తాండవం' చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. బ్లాక్‌బస్టర్ హిట్ 'అఖండ'కు సీక్వెల్ ఇది. 14రీల్స్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో సంయుక్తమీనన్ కథానాయికగా ఖరారైంది. కథాగమనంలో ఆమె పాత్ర కీలకంగా ఉంటుందని దర్శకుడు బోయపాటి శ్రీను తెలిపారు. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతాన్నందిస్తున్నారు.

## పగ తీర్చుకునే వెంకటలచ్చిమి

'ఆర్ఎక్స్ 100' 'మంగళవారం' వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైంది కథానాయిక పాయల్ రాజ్‌పుత్. ఆమె టైటిల్ రోల్‌ని పోషిస్తున్న తాజా చిత్రం 'వెంకటలచ్చిమి' శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పాన్ ఇండియా స్థాయిలో ఆరు భాషల్లో తెరకెక్కించబోతున్న ఈ చిత్రానికి ముని దర్శకత్వం వహిస్తున్నారు. రాజా, ఎస్ఎస్ చౌదరి నిర్మాతలు. ఆదివాసీ మహిళ ప్రతీకార కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు ఆసక్తికరంగా ఉంటాయని దర్శకుడు ముని పేర్కొన్నారు. ఈ కథ తనకు ఎంతగానో నచ్చిందని, ఈ సినిమా తర్వాత తనను ప్రేక్షకులు వెంకటలచ్చిమి అనే పేరుతో పిలుస్తారని, అంత బలమైన భావోద్వేగాలుంటాయని పాయల్ రాజ్‌పుత్ చెప్పింది. ఈ చిత్రానికి సంగీతం: వికాస్ బడిశా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ముని.



## వేసవిలో రానున్న జాట్

బాలీవుడ్ అగ్ర హీరో సన్నీ డియోల్ నటిస్తున్న తాజా చిత్రం 'జాట్'. గోపీచంద్ మలినేని దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఏప్రిల్ 10న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సన్నీ డియోల్ భుజంపై భారీ తుపాకీని మోస్తూ యాక్షన్ ప్యాక్డ్ అవతారంలో కనిపిస్తున్నారు. 'పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా ఇది. పోరాట ఘట్టాలు హైలైట్‌గా నిలుస్తాయి. 'పుష్ప 2' చిత్రంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించిన ఈ చిత్ర టీజర్‌కు మంచి స్పందన లభించింది' అని మేకర్స్ తెలిపారు. రణదీప్ హూడా, వినీత్‌కుమార్ సింగ్, సయామీఖేర్, రెజీనా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, టీజీ విశ్వప్రసాద్, రచనదర్శకత్వం: గోపీచంద్ మలినేని.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com